
# సెకెండ్ హ్యాండ్

**— సింహం**




"ఇంపోర్టెడ్ ఎలక్ట్రానిక్ వాచీ ఒకటి అమ్మకానికుంది కొంటారా !"

నారాయణరావు వెంకట్రావు నడిగేడు.

మూడేళ్ళక్రితం వెంకటరావు నారాయణరావు పని చేస్తున్న ఆఫీసులో అసిస్టెంటుగా చేరేడు. అప్పటినుండి నారాయణరావుకి వెంకటరావు తెలుసు.

"ఎంతేమిటి ?" రాస్తున్న ఫైల్లోంచి తలెత్తకుండానే ప్రశ్నించాడు వెంకటరావు.

"నా ఫ్రెండు పన్నెండు వందలకి కొన్నాడు — మీకు వెయ్యికిచ్చేస్తాడు" అన్నాడు నారాయణరావు.

"అంటే ! సెకెండ్‌హ్యాండ్ వాచా ! !" కంపరంగా అన్నాడు వెంకటరావు.

"సెకెండుహ్యాండంటే మరీ పాతది కాదులెండి. నా ఫ్రెండు కొని పదిరోజులే అయింది. ఇంతలో వాడికి అర్జెంటుగా డబ్బు అవుసరమొచ్చింది. అందుకని అమ్మేస్తున్నాడు నన్నే తీసుకోమన్నాడు. కాని ఇప్పటికిప్పుడు నా దగ్గర అంత డబ్బులేదు. అందుకే ఎవరైనా తీసుకుంటారేమోనని ప్రయత్నిస్తున్నాను" నారాయణరావు, వెంకటరావుని నమ్మించడాని కన్నట్లుగా చిన్న లెక్చెరిచ్చాడు.

"వద్దండి. సెకెండుహ్యాండయితే నేను తీసుకోనని మీకు తెలుసు గదా ! దయచేసి మరోలా అనుకోకండి" రాసిన ఫైల్ చేత్తో పట్టుకుని ఆఫీసరు క్యాబీనులోకి వెళ్ళిపోయాడు వెంకటరావు.

వెంకటరావు ధోరణి నారాయణరావుకేమీ కొత్త గాదు.


ఆ మధ్యనోసారి ఇద్దరూ కలిసి సినిమా కెళ్ళారు.

టైమయిపోయిందనీ బస్సులో అయితే రూపాయతో పోయేదానికి అయిదురూపాయలిచ్చి ఆటోలో వెళ్ళారు. తీరా వీళ్ళు వెళ్ళేసరికి అక్కడ హౌసుఫుల్లు అయిపోయింది. తిరిగిరావడం ఇష్టంలేక బ్లాకులో టిక్కెట్లు బేరమాడేడు నారాయణరావు. బ్లాకులో టిక్కెట్లు ససేమిరా తీసుకోడానికి వీల్లేదన్నాడు వెంకటరావు. అదేదో పెద్ద ఆదర్శమనుకున్నాడు నారాయణ


మా ఖాతాదారులకు హృదయపూర్వకమైన దసరా శుభాకాంక్షలు


# Housewives' favourite showroom. For Electrical & Domestic appliances.

**WET GRINDER:**
To grind soaked food grains & masalas for homes, hostels, hotel, canteens & commercial purposes. A unique system for grind. Nice in shape smooth running minimum electricity.




**EXPRESSO COFFEE MACHINE:**
Available in different sizes from 60 cups to 200 cups for commercial use in hotels, canteens, commercial purpose etc., Made with Stainless steel body.






**HOT CASE:**
Keeps your food warm or hot,useful for homes hotels, hostels,cafetaria etc. Negligible Power consumption Designed for 230 volts AC. Power consumption on 500 watts/600 watts. Decent in looking.






**POP CORN MACHINE**
cute in shape Pop corn machine is available in different sizes for commercial use in Hotels, Canteen's Theaters, and other commercial purposes etc

**COOKING RANGE:**
Multipurpose gas cooking range for convenience in cooking, grilling & baking etc., available in super flame & GEM. Roomy oven, can accommodate four or five items at a time.




**TEA URN:**
Available in different sizes from 35 cups to 175 cups for hotels, canteens, hostels, cafeterias etc., Made with Stainless steel body it keeps same temperature upto 8 to 10 hours. Decent in shape.






**JUICER**
It is made for commercial use only. It is in a big shape with metalic body. Can run on Electricity you can have fresh juice of any fruit at any time at the Touch of your finger for commercial use etc.



**TROLLY:**
The Answer to your Bed room drawing room & lawn service. Made with stainless body and glass. Richest in look easy for serving a unique boon to your home.

**STAINLESS STEEL CHAFING DISH:**
The answer to your buffet & banqueting problems for homes, hotels and commercial purpose. You can serve any were at any time.



## For Quality Variety Service.

**Steel Palace** ®

NAMPALLY
STATION ROAD
HYDERABAD-1
Phone 52808 46150

**Brightways Enterprises**

LEONAR ADS

డా॥ పి. వి. కె. రావ్, B.A.

వైద్యవిద్వాన్, వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్.



వివాహము వాయిదా వేయవలసిన అవసరము లేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్రస్ఖలనములకు ఆయుర్వేద చికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి.
ఫోన్: 700, 1010.



సంతానము గర్భాశయ వ్యాధులు, సెక్స్ అంతరంగిక సమస్యలు, సుఖ వ్యాధులు, మొలలు, చర్మ వ్యాధులకు అనుభవ చికిత్స. పోస్టుద్వారాకూడా చికిత్స కలదు

సరోజ నర్సింగ్ హోమ్,
డాక్టర్ యన్. సరోజిని, డాక్టర్ వి. మధు
H.O. కొత్తపేట చౌకు, కె. టి. రోడ్, విజయవాడ—1
బ్రాంచి: శీలంవారివీధి, జిన్నాటవర్ గుంటూరు.

మీకు బేబీ/బాబు కావాలా



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలతో విసిగి చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చినయోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష సంధ్యాదోష నివారణా నిపుణులు. ఉచిత వివరములకు:

శ్రీ నాగార్జున మూలిక కుటీరం,
రామాలయం వీధి, తెనాలి—2. | 2వ లైను, కేదారేశ్వరపేట, విజయవాడ-3.

# సెకెండ్ హ్యాండ్

రావు. కాని కాదుట బ్లాకులో కొన్న టిక్కెట్లు సెకెండుహ్యాండుట. అందుకని వచ్చా న్నాడట వెంకటరావు 'బాగానేవుంది వెర్రి' అనుకున్నాడు నారాయణరావు.

మధ్యాహ్నం క్యాంటీన్‌లో నారాయణరావు, వెంకటరావు మరో ఇద్దరు కొలీగ్సు కలిసి టీ తాగుతున్నప్పుడు మళ్లీ వాటి ప్రసక్తి వచ్చింది.

"నాకు సెకెండుహ్యాండు వస్తువులంటే అసహ్యం. ఎవరో వాడిన వస్తువును తిరిగి మనం వాడాలంటే నాకు పరమ కంపరంగా వుంటుంది. అందుకే నే నెప్పుడూ కొత్త వస్తువుల్నే ప్రిఫరు చేస్తాను. దొరికితే కొత్తది కొనుక్కోవడం లేదా వాటి విషయమే మరచిపోవడం. చిన్నప్పటినుంచి నా పద్ధతి అంతే నేను చదువుకునే రోజుల్లో కూడా మా నాన్న సెకెండ్‌హ్యాండు పుస్తకాలు కొంటానంటే నేను ఒప్పుకునేవాడిని కాదు నా కోసం తప్పనిసరిగా మా నాన్న కొత్త పుస్తకాలే కొనేవాడు..."

ఎవరో పిలిచేసరికి సెకెండుహ్యాండ్ వస్తువుల మీద ఇస్తున్న ఉపన్యాసం ఆపి అటు వెళ్లాడు వెంకటరావు.

"మరయితే వీడికి డిగ్రీలో ఫస్టుక్లాసు రాకుండా సెకెండుక్లాసు ఎందుకు వచ్చిందో!" ఎకసెక్కంగా అన్నాడు గోవిందు.

గోవిందు, వెంకట్రావు ఒకే కాలేజిలో చదువుకున్నారు. ఒకే ఆఫీసులో పని చేస్తున్నారు.

గోవిందు ఎత్తిపొడుపుకి మిగిలిన ఇద్దరూ నవ్వారు.

* * *

చాలా ఆందోళనతో హాస్పిటల్‌లో అడుగు పెట్టాడు వెంకటరావు. అదొక ప్రైవేటు నర్సింగుహోం.

తన భార్య సుగుణకు ప్రసవం కష్టమవుతోందని, అవసరమైతే ఆపరేషను కూడా చెయ్యవలసి వుంటుందని మామగారు ఆఫీసుకి ఫోనుచేసి చెప్పగానే హడావుడిగా హాస్పిటల్‌కి వచ్చాడు వెంకటరావు.

వెంకటరావుకి నిరుడే పెళ్లయింది. అతని భార్య సుగుణ కిది తొలి కాన్పు.

నవ్వు ముఖంతో ఎదురయ్యారు వెంకటరావు మామగారు.

"అల్లుడూ శుభవార్త! ఆపరేషను అవసరం లేకుండానే అమ్మాయికి ప్రసవమయి పోయింది. మగబిడ్డ పుట్టాడు" అంటూ తొందర తొందరగా బయటకి వెళ్లిపోయా రాయన

వెంకటరావులో ఆనందం ఉప్పెనలా పొంగింది ఆ ఆనందంలో ఏం చెయ్యాలో తోచక డాక్టరు గదిలోకి వెళ్లాడు

డాక్టరు వెంకటరావుని చూడగానే "కంగ్రాచ్యులేషన్సు మిస్టర్ వెంకట్రావ్! మీకు మగ కుర్రవాడు పుట్టాడు" అన్నది.

"థాంక్యూ డాక్టర్! నేను సుగుణని చూడొచ్చా!" చాలా ఆత్రుతగా అడిగాడు వెంకటరావు.

"మరో గంట పోయాక తప్పకుండా చూడొచ్చు. అంత దాకా ఇక్కడ వెయిట్ చెయ్యండి" అంటూ డాక్టరు తన స్టెత్ తీసుకుని బైటికి వెళ్లిపోయింది.

చేసేదిలేక అక్కడ కుర్చీలో కూలబడ్డాడు వెంకటరావు.

ఇంతలో ఆ గదిలోకి సుగుణ ప్రసవానికి ఎటెండైన ఆయా వచ్చింది.

"దండాలండి బాబుగోరూ! మగపిల్లోడు పుట్టినాడు. ఈ తడవైనా నాకు ఘనమైన బవుమానం ఇయ్యాల" అంది సంబరంగా.

"అలాగే ఇస్తాను గాని; నాకు పిల్లలు పుట్టడం ఇదే మొదటిసారి తెలుసా!" అన్నాడు వెంకటరావు ఆయ మాటలు సరిగ్గా అర్థం గాక.

"అదేటి బాబూ! అలాగంతారు! పోయిన సారి సుగుణమ్మగోరు ఆడపిల్లని కననేదా! అప్పుడు తమరు అమెరికాలో వుండారు గందా! మీ మావగోర్ని అడుగుతే అల్లుడు అమెరికాలో వుండాడని సెప్పిండ్రు, బవుమానం అడిగితే ఆడపిల్ల పుడితే బవుమానమేటే, ఆడపిల్లంటేనే కరుసు. ఈసారి మగపిల్లాడుడితే తప్పకుండా ఇత్తాన్లే అండారు. అనుకున్న ప్రకారం మగపిల్లాడు పుట్టినాడు. తమరు కూడా సాయంగా వొచ్చేరు. ఈపాలి నా కెట్టాంటి బవుమతి ఇత్తారో! ఏటో!"

స్టేషను తప్పిపోయిన రేడియో లాగ ఆయా వాగుడు సాగిపోతోంది.

వెంకటరావుకి మాత్రం కళ్లముందు ఆ గదిలో గోడలు, వస్తువులు గిరగిరా తిరగ సాగాయి.